970 Vol. XXII] July, 1924 [No. 3

Society for the Prevention of Cruelty to Animals, Madras

16 AUG

ENGLISH & TELUGU.

# TIT-BITS OF ANIMAL LIFE

జంతు వర్తమాన సారము.

*Copies can be had on application to the Honorary Secretary, S.P.C.A., Vepery, Madras.*

**Annual Subscription, Half a Rupee, payable in advance.**



EDITED BY

**RAI SAHEB G. VENKATARANGA RAO, M.A.,**

*Member of the S.P.C.A.*

చెన్నపురి: జీ. హిం. ని. సంఘపు మెంబరైన

రాయ్‌సాహేబు జి. వెంకటరంగరావు, ఎం.ఏ., గారివలన రచియింపబడియె.

PUBLISHED QUARTERLY.

# TIT-BITS OF ANIMAL LIFE.

A QUARTERLY ADVOCATE OF HUMANITY FOR SCHOOLS AND FAMILIES.

# జంతు వర్తమాన సారము.

పాఠశాలలోను ఇండ్లలో నుపయుక్తమగు మూఁడు నెలల కొకమాఱు ప్రచురింపఁబడు

జీవకారుణ్య విషయముల పత్రిక.

సంపుటము XXII.] JULY 1924-సం॥ జూలై నెల. [సంచిక 3.

## I
## Why Certain Hunters Quit Shooting

### GOD'S COVENANT

In the beginning of creation, God said, ' Behold I establish my covenant with you, and with your seed after you : and with every living creature that is with you, the birds, the cattle, and every beast of the earth.' So, according to God's word, not only the God-created man, but also the God-created creatures, are included in God's creation, in God's provision, in God's laws, and in God's covenant.

But was God's covenant with man fulfilled to the creatures of creation in Paul's day ? Listen to Paul's words. He says, ' To this day, we know that the entire creation sighs and throbs with pain.' To Paul the Christian religion means man's redemption, and through man's redemption, a redeemed condition for every creature. Paul believes that just as man's sin had its cursing effect upon the animal creation, so man's redemption will also have its saving effect upon the animal world. And this is certainly a logical conclusion.

### PAUL'S BELIEF

A farmer of Rhode Island, some time ago, got up in a religious meeting to tell of his conversion, and said, ' Before I was converted, I was profane, rough, and cruel, but when I became a Christian, my horse, my dog, and even the old cat knew that a change had taken place in my life.' Now that's exactly what Paul is talking about here in this text ; he says, the man who has experienced God's mercy in his own redemption will have mercy for every creature associated with him. Yes, says Paul, speaking prophetically, ' The entire creation waits with eager longing for just such redemption from Christ through the sons of God.'

### CHRISTIAN PEOPLE INDIFFERENT

But has that prophecy been fulfilled ? Let us look from the humane view point at the cruelty situation among the creatures of God's creation in America to-day. It is carefully estimated that over a million fur-bearing animals pass through the indescribable torture of the steel trap annually ; millions of young birds starve to death because man kills the parent birds. Why ? Simply because Christian people have not so much as lifted a finger in protest to this barbarous treatment of those poor dumb creatures out there on the plains and hills.

Millions of feathery birds, tortured and slaughtered every year—why ? Simply to satisfy woman's vain ambition, according to the dictates of fashion in dress.

Then think of the other millions of creatures, terrified, tortured, and killed, in the so-called ' Hunting Sport.'

### WHY DR. OAKLEY QUIT SHOOTING

Listen to Dr. Oakley. He says : ' When I was a mere lad, my father sent me on an errand through the woods. I took my gun, and on the way heard two birds singing in the branches above me. I drew my gun and fired, and one of the birds fell dead to the ground. I ran and picked it up, looked at its beautiful coloring and soft downy feathers, then threw it down, and went on my way. Later in the day, I returned and saw a touching sight—its

little mate was down upon the ground, with drooping wings, hopping all about it, while calling in plaintive tones, but there was no response. As I looked and listened, my heart grew sad, and I bowed my head saying, 'I wish I hadn't killed it.' I went home and left the little mourner calling in vain for his dead mate, but I have never forgotten that sad experience. Since that day I have never shot in my life. Over fifty years have now passed, and yet I often think how I brought sorrow and separation between two innocent little companions who were simply singing sweetly together in the woods. And the thought of it still saddens my memory.'

### VERY OFTEN A THOUGHTLESS CRUELTY

Cruelty is so often thoughtless. If all hunters could honestly feel the appeal of the suffering animal world—of those frightened before they are killed; of those injured, but not killed, and left in the wilds to slowly die in agony; and of the wildest animals of the forest that in pain have turned at last in trust to their pursuers for help and protection—I say if all hunters could honestly feel the appeal of the suffering animal world, the hunting game would lose much of its sport because of a genuine sympathy for those that need our help and protection. *Cruelty is so often a matter of custom.*

Kindness is a matter of education. A philosopher was once asked to outline a course of education for a young prince and he said: **'During his youth teach him to be kind to every living thing, lest by indulging in small cruelties he should later lack feeling for his fellowmen.'**

### NERO CRUEL IN YOUTH

The boy Nero amused himself by spearing flies with a needle that he might have the fun of seeing them wriggle in their pain. The man Nero found increased pleasure in watching the Christians burn while Rome went up in flames. 'For whatsoever a man soweth, that shall also he reap.'

### CRUELTY A SIN

I know there are those who call it sentimental and foolish to talk about kindness to animals, and there are those who say, 'Boys must be boys. It's the boy nature to bottle flies, to torture toads, to rob birds' nests, to stone cats, chase dogs, and abuse horses.' I know some boys do, but I want to say most positively *that does it is not true to his best nature.* God has implanted kindness within our bosoms, and every time that we are cruel we sin against God, and against the most sacred interests of our character and souls.

### GREAT LOVERS OF NATURE

Then think of such men as Theodore, Kingsley, Whittier, Burns, Darwin, Burroughs, Lincoln, and Gibson, lovers of nature and all loved by all creatures of the world. The birds hopped upon their shoulders for grain; the squirrels went down into their pockets for nuts, while even the fish in the pond waited for their coming. These men loved nature, and the creatures of nature loved them, and the whole world loves these men to-day for that reciprocated affection.

### THE IMPULSE OF KINDNESS

A short time ago this item appeared in one of the New York papers. 'Hundreds of people to-day stopped to watch a Humane Society Crew climb a slippery roof, and crawl out on an electric wire to rescue a sparrow that had been caught by one of the loose strings of the cable.' Only a sparrow, and yet the humane impulse that rescued that sparrow, is the same impulse that has built our hospitals; that has erected our asylums; that is changing our prisons from pens of punishment to reform schools for character; that has organized our charities, and sent relief to the plague-stricken of the world. Yes, the humane impulse that led to the rescue of that sparrow is the impulse of kindness, consideration and mercy, that should unite all hearts that love, in the service for all who suffer.

When Ian MacLaren, that world-famed lover of nature, of men, and of God, was being buried a short time ago, the finest thing said of him was: **'To Ian MacLaren life presented itself as one long opportunity for being kind.'** What better thing could be said of any of us when life is done!

'Among the noblest of the land,
Tho' he may count himself the least,
That man I honor and revere,
Who, without favour, without fear,
Always and ever, dares to stand
The friend of every friendless beast.'

(Reprinted from a sermon given by Rev. Dr. George Brewer, in the *National Humane Review* for June, 1923.)

197959
KZ m 211, v.17 B



## II

## A Camera or a Gun.

How much fun is there, if you answer from deep down in your heart, how much real satisfaction is there, in taking the life that God gave as His best gift, and that once taken, no power can give back?

There is nothing more beautiful in outdoor life than a bird a-wing in the clear sky or swaying back and forth on a twig, telling the world how happy he is, and how good life is. He is telling to us, confidentially, how hard he has worked, with the help of his mate, to get that nest just right, and now he has to work hard to feed a number of wide, always-open bills, but that he doesn't care, for they are such wonderfully bright, sweet babies, and he will tell the world they are.

How much better to study the little fellows at close range, noting their form, their colouring, their ways that seem so human sometimes, than to cut short their lives, brief at best, with a careless shot!

There is so much more 'fun' in studying the tiny creatures, if you will once try that, and there is such a fund of knowledge stored up in such a study!

This morning I stood watching a flock of birds eagerly picking up crumbs I had thrown to them. There was a crowd of chattering chickadees, and just as they had settled to the business of satisfying keen appetites, down among them hopped a redbird, like a big, crimson blossom. He did not seem hungry, but strutted back and forth, as if to show them what a really beautiful bird he was, then, as if catching my desire to see him more plainly, he hopped to the porch just in front of the window, strutting back and forth again, as if to call forth my admiration. And I did admire him, exclaiming softly, 'Oh, you beauty, you beauty!' Then, as if satisfied, away he flew. Could I have taken that little life then? No sooner than I could have robbed a human friend of life.

Do you know that without the busy little fellows to check bugs, beetles, and other harmful insects, there would be no grain crops for the farmer and for us?

Several years ago the farmers of a western state, believing the birds were destroying their crops, set out to exterminate them, which they did, gleefully, no doubt. But, as in many other cases, their laughter was turned to sighing, for the insect pests then had their way, and the crops, year after year, fell a prey to their insatiate appetites. Then what do you think the wise farmers did? Why, just wrote Washington to please, please send them some birds, and be quick about it, or there would be no more crops in that state.

Did you ever note the intelligence of birds? It is wonderful, beyond understanding.

And yet these wonderful little children of the Great Father are shot, maimed, killed, and just for fun! Their tiny bodies are left on the ground without one backward glance, perhaps; little ones left in the nest to die from torture of hunger, and all for fun!

When next you go hunting, and go for fun, **leave that destructive gun at home, and take a camera instead,** or a note-book and pencil for taking notes on the wonderful things you will see, if you keep your eyes open.

(Reprinted from an article by Florence Jones Hadley in *Our Dumb Animals* of Boston.)

## III

## How to Care for Cats and Dogs

### PRACTICAL ADVICE GIVEN BY KING COUNTY HUMANE SOCIETY

In a little pamphlet published by the King County Humane Society reviewing the splendid work of that organization for animal protection in Seattle, there appears an article giving excellent practical advice on the care of cats and dogs. Much of the information is of the sort needed by all owners of animals and we take pleasure in quoting excerpts from it as follows:

'It is as cruel to keep a dog tied up as a boy or a man, but if you are obliged to do so occasionally, run the ring at the end of his chain over a clothes-line or long wire so that he may run back and forth the full length of the line. Don't use your dog for a few weeks in the fall and then condemn him to eleven months of hideous captivity on a chain or in a small inclosure.

'If you can't treat your dog decently give it to someone who will. He is very sensitive to ill treatment, hard words or imprisonment.

'Keep his house from extreme heat or cold; hang a cloth over the door to keep out winter winds and give him a bed of clean straw, or big wads of newspapers, or cedar sawdust. Cedar sawdust will drive off most of the fleas. See that filth does not collect around his house. Keep fresh clean water at hand; feed him regularly and more in winter than in summer.

'If your dog is poisoned with strychnine, he will have convulsions and stiffen out and fall stiff and hard as if he had been dead some time. He may, however, have a number of these before dying and if you begin in time you will probably save him by dosing heavily with warm—not hot—lard or oil. Give from one to three cups according to size of dog and repeat in thirty minutes. When he feels better give him a big dose of castor oil; this is good for other troubles also.

'To dose him, take him between your knees facing away from you; clasp hand tightly around his muzzle and pull it straight up; then, with the other hand pull the skin away from the side of his jaw and mouth; this will form a pocket in which medicine may be poured *very slowly* from a bottle, or better still, from a small funnel. It will trickle through between his teeth and into the back of his mouth and he will have to swallow it if you continue to hold his head up. No creature can swallow with his mouth open, so keep it shut.

'Arsenical poisoning is harder to treat. Call a doctor if possible. If not, try dosing with a tablespoonful of mustard in a cup of warm water to make the dog vomit. Repeat if necessary. This may also be used in cases of strychnine poisoning but we have always found the oil treatment satisfactory if given in time. We cured one dog four times with this treatment.

'Watch your puppies particularly for worms. Sometimes they get so bad as to come up in the throat and cause the animal to cough as if it had a cold. The hair gets rough and he looks miserable; he may even have fits. Mix five drops of turpentine in a tablespoon of castor oil and give one to three tablespoons, according to size of dog; this may give relief, until you see a doctor or get some good vermifuge.

'Distemper is a very common ailment. It is contagious and little can be done for it except careful nursing and keeping the animal away from extremes of temperature. Symptoms are varied; sneezing, vomiting, coughing, inflamed and running eyes and nose, dragging hind legs and general disturbance of the bodily functions. If you can't take care of such a case and nurse the animal properly, bring him to the shelter and we will humanely put him to sleep.

'Attacks of acute and very painful indigestion are often mistaken for rabies. Any animal that is suffering severely may be excused for snapping at anyone who disturbs it, so don't jump to the conclusion that your dog is mad and should be killed.

'Mange may usually be easily cured if not carelessly neglected. Symptoms are itching, scratching, hair comes out in spots which spread if neglected, and become sores. At the first symptoms, mix a tablespoonful of kerosene with a cup of warm lard and rub on the spots three or four times daily; dose with castor oil, also.

'If you see a mangy starving cat or dog on the streets, don't go off and leave it to its fate. Find some way to get it to the Society's shelter.

'Most dogs are at times bothered with fleas. Wash them in warm water with flea soap or put a dessertspoonful of kerosene to each pail of warm soap suds and wash him thoroughly. Repeat after two days and then again if necessary. The first bath will not kill the nits.

'Cats are hard to treat, but they will respond to careful nursing in cases of bad colds and ordinary sicknesses. Worms frequently cause moping and even fits. Treatment same as for pups but give less medicine. Cats sometimes die of homesickness when taken from home and confined.

'Don't spread surplus kittens about your neighbourhood. It is cruel to the kittens and unfair to your neighbours. Most children are glad to take a kitten or a pup, but often when they get home with it, their parents won't accept it and it is turned out into the street. Bring your surplus to the shelter, especially the females.'

## IV
## Abraham Lincoln and Animals

Nathaniel Wright Stephenson in his biography of Abraham Lincoln declares that as a boy the future President 'astounded his father by refusing to own a gun. He earned terrible whippings by



releasing animals caught in traps. Though he had in fullest measure the forest passion for listening to stories, the ever-popular tales of Indian warfare disgusted him. . . . The stories of talking animals and of Aesop fascinated him.

'This thrilled curiosity about the animals was the side of him least intelligible to men like his father. It lives in many anecdotes: Of his friendship with a poor dog he had which he called 'Honey'; of pursuing a snake through difficult thickets to prevent its swallowing a frog; of loitering on errands at the risk of whippings to watch the squirrels in the tree tops; of the crowning offence of his childhood, which earned him a mighty beating, the saving of a fawn's life by scaring it off just as a hunter's gun was levelled, and by way of comment on all this there is the remark preserved in the memory of another boy to whom at the time it appeared most singular, 'God might think as much of that little fawn as of some people.' Of him as of another gentle soul, it might have been said that all the animals were his brothers and sisters.'

## V
## Ants

The researches of P. Huber and Sir John Lubbock (Lord Avebury) have made students of natural history familiar with the highly developed senses and the power of communicating with one another possessed by ants. These insects are guided by light, being very sensitive to utra-violet rays and also by scent. The latter power enables them to distinguish friends from foes, as those in one nest have a different kind of odour from those in another. Whether they can hear sounds, as we do, is a moot question. They are apparently not disturbed by the sound of a syren blown close to them but they can certainly feel vibrations. Ants also possess the sense of taste, though its range is different from that of man. A lecturer speaking recently of the remarkable marches made by colonies of ants, witnessed on a small scale in every Madras compound, said that when these creatures come to a small stream they will climb a tree and, the one gripping the other, they will make a living bridge to a tree on the other side of the stream, their mates crossing this living bridge. Such a method of transportation over streams has long been known to be practised by monkeys in South America but its use by ants is new to us. It would be interesting to know if any of our readers can corroborate the statement from personal experience of one or other of the various species familiar to us in Southern India.

## జంతుహింసా నిషేధము

పురాతనకాలమునుండియును పుణ్యభూమియని ప్రసిద్ధిచెందిన ఈ భరతఖండము హింసకు తావీయక మెలఁగుచుండెను. ఎందఱెందఱు మహాత్ములు బుద్ధునివంటివారు 'అహింసయే పరమధర్మమగును' అని అన్నిచోటులయందును వెల్లడిచేసియుండలేదు? వారందఱును అట్లు జనులకు ప్రసిద్ధిపరచుటయేకాక తామును ఆచారపూర్వకముగ నడచికొనియేయున్నారు. ఎందఱెందఱు మహారాజులు జంతుహింస పరిహరింపతగినదని శాసనములను చేసియుండలేదు? ఇందునకు ప్రబల నిదర్శనము మన యశోకవర్ధన మహారాజేయగుచున్నాడు.

ఈ చక్రవర్తి జంతుహింసా నిషేధము చేయుటయేకాక వాని రక్షణాదులయందును మిక్కిలి శ్రద్ధవహించియుండెను. ఇతని యభిప్రాయము జంతువులెల్లను పావనములగునవి యనియే. కావుననే ఇతడు తన ప్రథమ శిలా శాసనమునందు, పాటలీపుత్రమునందు, జాతరల యందు ఏ జంతువులనుగాని బలియొసఁగ కూడదనియు, జంతుహింసాకరములగు ఏలాటి యుత్సవములును జరుపకూడదనియును శాసించెను. అంతకుమున్ను తన పాకశాలలో కొన్ని జంతువులను హింసించి వండుచున్నను ఈ శాసనము నిర్మించినది [illegible] ఏ జంతువును గాని చంపి తన [illegible]యు శాసించెను.

తన ప్రజలు చేయవలసిన ధర్మాచరణములలో పశువులను హింసింపకుండుట ముఖ్యమగునదిగా ఏర్పరచెను. పాపకృత్యములయిన పది యపరాధములలో 'ప్రాణాతిపాద' అనగా జీవజంతువును వధించుట మొదటితప్పుగా [illegible]ండెను. ఇతని కాలమున జ [illegible] మృగయాయాత్ర నిషే ధ [illegible] బదులుగా ధర్మయాత్రలు విధింపబడియెను. తమకు ఎవ్వరును హాని చేయరని జంతువులకు నమ్మకముకలిగినయెడల అవియన్నియును శాంతముగానుండి సుఖించుచుండునని అతనికి దృఢనిశ్చయము.

జంతుహింసను చేయకుండుటయేకాక వాని రక్షింపవలసినదికూడ తన మతధర్మమనియే అతని యుద్దేశము. అతని కాలమున పశువుల కాపరి తన మందలోని ప్రతి పశువును గుర్తింప గలిగి పశువుల చర్మమును ఆశ్రయించియుండు గోమారులుమొదలగు జంతువులను నశింపజేయు సామర్థ్యముకలిగి, వాని వ్రణములను మాన్పు ఉపాయములను తెలిసియుండవలసినట్లు నిర్బంధముండెను. పశువుల మేతలకుగా అనేక సదుపాయములను కల్పించెను. వానికి దాహాదులకు అనుకూలమగునట్లు పెక్కు జలవసతులను ఏర్పాటుచేసెను. తన రాజ్యములోనివారు ఏ జంతువునుకాని హింసింపక సరిగా రక్షించుచున్నవారా యనుటను అధికారులమూలమున కనిపెట్టుటయేకాక తానును అప్పుడప్పుడు కనుగొనుచుండెను.

మనుష్యులవలె జంతువులయొక్క సౌఖ్యమునకుగూడ భంగము కలుగకూడదని యెంచి తన రాజ్యమునను, తన మిత్రమండలివారి రాజ్యమునను మానవులకువలె జంతువులకుకూడ వైద్యశాలలను ఏర్పరచి తగిన చికిత్సలు చేయించుచుండెను. పశువైద్యశాస్త్రములను విశేషముగా సంపాదించెను. వానికి తగునట్టి ఓషధులను దేశదేశములనుండి తెప్పించి నాటించెను. ఏ జంతువునకుగాని ఏలాటి వ్యాధులును కలుగకుండులాగున మిక్కిలి జాగ్రత్తతోడ విచారించుచు పోషించుచుండెను. రాజబాటలయందును మనుష్యులకువలెనే జంతువులకును ఉపయోగార్థము చెట్లను నాటించెను. ఇట్లు జంతువులను హింసింపక ఆపదలపాలుకాకుండ రక్షించుట తన విధియని తలచుచుండెను.

జీవజంతువుల వధించుటగాని, వానికి బాధ కలిగించుటగాని బౌద్ధధర్మాచరణమునకు మిక్కిలి విరుద్ధమగునదియని శిలాశాసనము కావించెను. "జీవకోటిలోనివానికెల్ల ఈ లోకమున సుఖము కలుగజేసి తన్మూలమున పరలోకసుఖప్రాప్తులుగా చేయుట నా సర్వప్రయత్నముల యొక్క ముఖ్యోద్దేశము" అని తాను పలికియున్నాడు. దానిని ఆచారమునకును తెచ్చియున్నాడు. దీనివలననే తనకు అన్ని పుణ్యములును కలుగునని ఇతఁడు బహిరంగముగా తెలుపుచుండెను. నానాదేశములకును తన మనుష్యులను పంపి ఇట్లే బోధింపజేయుచుండెను.

భక్షణయోగ్యమగు జంతువులను గుఱించియును 'వివిధచిత్రవధ' అనగా అంగముల ఛేదించుట మొదలగువానిని గుఱించి కొన్ని నిబంధనలను లిఖియించియున్నాడు. తన రాజ్యమునందు ఎల్లయెడలను, పండుగదినములలోను, ఇతర నియమితదినములలోను ఎద్దులకుగాని, ఇతర చతుష్పాదజంతువులకుగాని విత్తులుతీయగూడదని ఆజ్ఞాపించెను. నిరూపింపబడిన కొన్ని పక్షముల (Fort-night) యందు గుఱ్ఱములకును, ఇతర పశువులకును వాతలు వేయుట అధర్మమని ప్రకటించెను. ఈ సూక్ష్మనియమములన్నియును జరిపించుపని ధర్మోపదేశము చేయువారలకును, దండనాధికారులకును నియమించి తానును పై యేర్పాటులు సరిగా నడచుచున్నవా లేదా యనుటను స్వయముగానే గమనించుచుండెను. ఇట్లు జంతుహింసా నిబంధనలను ఏర్పరచి తన్మూలమున జంతువులలో శాంతత నెలకొల్పెను.



ఇట్లు బహుకాలమునకు ముందునుండియే జంతుహింసమాని వాని రక్షణమునకు తగిన యుపాయములు చేయుచుండిన ఈ హిందూదేశమున, నేఁటికాలమున అచ్చటచ్చట జంతుహింసలు జరుగుచుండుట మిక్కిలి శోకింపతగినదిగా నున్నది. అట్టి హింసలు మానిననే కాని ఈ దేశము సుఖస్థితిని పొందనేరదనుట నిశ్చయము. ప్రజల యోగక్షేమములు జంతువుల యోగక్షేమములపై బాధ్యపడియున్నది కావున వాని విషయమున ఎల్లరును జాగ్రత్తపుచ్చుకొనుటయే మేలగును.

ఈ ప్రపంచమునందలి ప్రాణివర్గమంతయును తరగతులవారీగా విభజింపబడియున్నదనుట ఎల్లవారలకును తెలిసినయంశమే. కావున హెచ్చుతరగతివారు తగ్గుతరగతివారిని హింసించినచో అట్టివారిని హింసించుటకు దేవుడు వేయికన్నులతో చూచుచు సిద్ధముగా కాచుకొనియేయుండుననుట నిర్వివాదాంశము. 'చెఱపకురా చెడేవు' అనునట్లు ఒకరికి హానిచేయవలయును అని యెంచినచో తామును చెడిపోవుదురనుటకు సంశయము కలదా? అట్లుండగా ఈ సూక్ష్మాంశమును గుర్తెఱుఁగని కొందఱు పామరులు మేఁకలను, పశువులు మొదలగువానిని కేవల స్వార్థపరులై హింసించుచున్నారు. ఒక్కరికిని చెఱుపు చేయక తమ పాలచే జనులకెల్ల జీవనము కల్పించుచు, వ్యవసాయాభివృద్ధికి సర్వవిధముల ఆధారపడుచు సాధువులతో పోల్పతగినప్పుడు తాము మొదటి దృష్టాంతమై నిలువబడుచుండు ఈ పశువులను హింసించుటకన్నను వేఱొక పాపము కలదా! ఇట్టి యకార్యములను ఆచరించినవారికి ఏలోకమునకాని సద్గతి పుట్టుటయెట్లు?

మఱియును ఈ కాలమున పట్టణములయందు పాలనమ్మువారు కొందఱు తమ పశువులను సరిగా పోషింపక దూఁడలకుకూడ లేకుండ దాని పాలను అమ్ముకొని తాము సుఖముగా జీవనము జరుపుకొనుచును, అవి శుష్కించినచో "దానివలనకదా మనము ఇన్నిదినములుగా సుఖించుచున్నవారము!" అను నెనరు కొంచెముకూడ లేక క్రూరహృదయులై ఆ పశువులను కసాయివానికి అమ్ముచున్నారు. ఇంతకన్నను హీనమగుపని యొక్కటి కలదా! ఇట్టివారిని ఏమిచేసినను దోషముండదు. వీరు ఆహారమును పెట్టకపోయినను వీధులయందుగల ఎంగిలియాకులను తినుచు రోడ్లయందు అచ్చటచ్చట అమర్చియుండు నీటితొట్లయందలి నీరును త్రాగుచునుండి యీనీచులకొఱకు తమ దూఁడలనుగూడ దారపోసికొనుచుండియు, పెట్టుపోతలు లేకపోయినను పేరునకు మాత్రము తమకు యజమానులగు వీరికి జీవనోపాధులను కల్పించుచు తమంతటనే బ్రదుకుచుండు ఈ పశువులను దీర్ఘాలోచనలేక మూఢులై ఈ పాపులు కసాయివానికి అమ్మి తాము పొందగల లాభమేమి? అంతకన్నను తామే వానికి ఆహారమువేసి చక్కగా కాపాడుచుండినయెడల అవి అంత శీఘ్రకాలములో క్షీణదశనుపొందక చాలకాలము బాగుగానుండి వీరికి ఇంకను విశేషముగా లాభమును ఇచ్చుననుట తెలియజాలకున్నారు. కావున అట్టివారు ఇంకమీఁదటనైనను తెలివితెచ్చికొని

తాము ఈ నీచకార్యములను మానినయెడల ఈ దేశము శాంతిని పొందగలదనుట నిరాక్షేపము.

## పశువుల సౌకర్యమునకు నీటితొట్లు.

బహుకాలముగా మదరాసున అనేకస్థలములందు పశువులు నీరుత్రాగుటకు అనుకూలమగునట్లు నీటితొట్లుండెడివి. పశువులు వానియందు నీరుత్రాగుచుండును. గుఱ్ఱపుబండివాండ్రును, ఎద్దుల బండివాండ్రును వారి వారి గుఱ్ఱములకును, ఎద్దులకును నీరుత్రాగించుచుండిరి. అనేకజంతువులకు అవి యుపయోగకరములుగా నుండెను. కొన్ని వేళలయందు ఆ వాడలలోని కుక్కలు సహితము ఆ తొట్లపై నెక్కి వానిలోని నీరుత్రాగి క్రిందికి దిగి మరల యథేచ్ఛముగా పోవుచుండును. ఇట్లు అనేక జంతువులకు ఆధారముగానుండు పై నుదహరించిన నీటితొట్లను వీధులు సంకోచము పొందియుండుటచేత వానిని విశాలముగా చేయవచ్చునను ఉద్దేశముతో ఇప్పటి కార్పొరేషనువారు ఎత్తివేయుచున్నట్లు తెలియుచున్నది. వారు అట్లు పగులకొట్టించక నిలిపియుంచినచో ఎన్ని జంతువులో బ్రదికిపోవును. నోరులేని ఈ జీవములకు సుఖము కల్పించుటకన్నను వేఱు ధర్మములేదు. కావున వారు ఇట్టివి కొట్టివేయించకుండుటయేకాక ఇంకను విశేషముగా ఇట్టి నీటితొట్లను అచ్చటచ్చటను కట్టించి జంతువులకెల్ల సుఖమును కల్పించిన బాగుండును. పల్లెటూళ్లలోనైనచో ఏ చెఱువో, గుంటయో యుండుటచేత పశువులకు నీటికి కష్టముండదు. పట్టణమున ఇట్టివి తప్పినచో ఇతరములగు నీటి యాధారములు ఏవియును వాటికి లేవు కదా?

## గోరక్షణశాలలు.

ఇప్పుడిప్పుడు అచ్చటచ్చట గోరక్షణశాలలు కొన్ని ఏర్పడుటచేత పశువులు సుఖించుటకు చాలవఱకు సౌకర్యము కుదిరియున్నది. వానియందు విశేషముగా పశువులనుచేర్చి వానికి కావలసిన మేతవగైరాలను సమకూర్చుచున్నారు. ఆ పశువులకు ఎట్టి వ్యాధులును కలుగకుండులాగున మిక్కిలి జాగ్రత్తపుచ్చుకొని కాపాడుచున్నారు. ఈ శాలలమూలమున ఎన్నియో పశువులు సుఖస్థితిని పొందుచున్నవి. లోకమున 'ద్రవ్యవంతుడును ద్రవ్యవంతునే పూజించి బీదయు ద్రవ్యవంతునే పూజించుచున్నట్లు మానవులును ద్రవ్యమూలమున మానవులనే కాపాడుచు పశువులును తమ పాలు మొదలగువాని మూలమున వారినే కాపాడుచుండినచో ఇఁక ఈ పశువులు పోవుదారియేమి? తమ కష్టసౌఖ్యములను ఇతరులకు చెప్పికొనుటకుకూడ నోరులేని యీ జంతువులను కాపాడుట మనకు ముఖ్య కర్తవ్యము. ఇంతకన్నను మించిన ధర్మకార్యము వేఱొకటి యుండబోవదనుట నిశ్చయము. ఇట్టి గోరక్షణశాలయొక్కటి ఇప్పుడు చూళనుండి టాకర్ సత్రమునకుపోవు మార్గమున కలదు. ఇఁకను అచ్చటచ్చటకూడ గోరక్షణశాలలు ఏర్పడుచున్నవి.

కావున ఇఁకమీఁదట ఇట్టి జంతుహింసలు మాని వీని సంరక్షణోపాయములు ప్రబలి ఇవి పూర్వమువలెనే మంచి స్థితిలోనికి వచ్చి మన యశోకవర్ధన మహారాజుయొక్క కాలమును మనకు స్మరణకు తెచ్చునను సూచనలు కనుబడుచున్నవి. సూచనలు అననేల? తప్పక యట్లే కాగలదు. ఇదియేకదా మన భరతఖండమున ముఖ్యధర్మముగ నెంచబడుచుండి



నది! ఇట్టి ధర్మము ఆచరణలోనికి వచ్చినపిదప దేశక్షేమమునకు ఎట్టి లోటును కలుగనేరదనుట సత్యము.

## జీవజంతు ప్రదర్శనము.

లోకములో జీవికి జీవి యాధారము. ఒక్క జీవినిగాంచి యొక్క జీవ మానందించును, ఒక్కదానికొక్కటి యుండకున్న లోకయాత్ర నడువదు. పక్షులకు మృగములు, మృగములకు మనుష్యులు నాధారము. ఇట్లే మనుష్యుల కన్నియు నాధారము. కావుననే జ్ఞానముగల మనుష్యులు జ్ఞానహీనములగు పశుపక్ష్యాదులను బెంచి వానిమూలమున ఆనందము నొందుచుందురు. వీఁవలన వారికి జీవనము జరుగుచున్నది. ఎవ్వరి యానందము వారిదగుచున్నది. ఆనందానురక్తులగు జనులు బహువిధములగు మృగాదులంగాంచి, కొందఱు పక్షులను గాంచి కొందఱు నానందింతురు. అట్టి విశేషములనుబట్టియే పలుతావుల నధికారులు, కీటకాదులు మొదలు మహాగజమువఱకుఁగల ప్రాణులను దెచ్చియుంచి లోకానందము నపేక్షించి వానిని బెంచుచున్నారు. వాని మూలమున ననేకులకు జీవనోపాధిఁ గలిగించుచున్నారు. కాని విశాలమగు ప్రపంచమునందంతటను దిరుగు ప్రాణులను నిర్బంధించి యొకచోట వైచుట యాలోచింపఁదగినదియే. దినమంతయు దేశములెల్ల దిరుగు ప్రాణుల నొక్క పంజరములోఁ బెట్టి బంధించి మన మానందించుచున్నామనుట విచారకరమైనదిగాని యది యానందములోనిది కాదు. అవి కష్టపడుచుండుట మన కానందముఁ గలిగించుననుకొనుట భూతదయగలవాని లక్షణముకాదు. లోకములో తొమ్మిదిమూరల పులిని నాలుగుమూరల చెఱువంటి బోనులో పడవేయుట. మేఁత పెట్టుచున్నను దానిని గాపాడుట యనిపించుకొనదు. మనవలె నవియు నానందింపవలయునన్న వానికి విశాలమై తిరుగుటకును ఆఁడుకొనుటకు పండుకొనుటకు తగిన స్థానము లేర్పఱచుట యుక్తము. రెండుగజముల పామును మూరెఁడు పెట్టెలోఁబెట్టి నిలివెఁడు మొసలినొకదానిని కొని దాని జతచేసి పాఁతఱగోతిలోఁ బడవైచియు సముద్రముదాఁటిన హనుమంతుని వంశమునపుట్టి యీ కాలమున ఈ చెట్టుమీఁది నుండి యా చెట్టుమీఁది కనాయాసముగా దాఁటు కోతిని గట్టిపెట్టియు మనము చూచి యొల్లానందింతుము. పాము పదినూఱేఁడులు బ్రదుకునఁట. ఏనుఁగు నూటయిరువదియేండ్లు జీవించునఁట. మన ప్రదర్శనశాలలో నెక్కడనైన దైవనిర్ణీతకాలములో సగముకాలమైన జీవించిన మృగమున్నదా? కారణమేమి? స్వేచ్ఛగా నవి సంచరించుటకుగాని, విహరించుటకుగాని వీలులేకుండ గాలిరాని చీఁకటి గుహాలలో కట్టివైచుటచేతనే. పశ్చిమదేశములం దిట్లుగాక జంతుప్రదర్శనస్థలములు విశాలమగునట్లేర్పాటుచేసియున్నారు. కావుననే యక్కడి ప్రాణులు బలముగలవి. చిరకాలము జీవించునవి, ఆరోగ్యముగలవి యగుటచే సుందరమై చూపఱకు మిగుల ఆనందము గలిగించుచున్నవి. మన చెన్నపురి కార్పొరేషను వారును అట్లు విశాలస్థలము లేర్పాటుచేసి వానియందా యా జంతువులకు తగినట్లు వృక్షములు, పొదలు నిర్మాణముచేయించి పచ్చికబయళ్లు పెంచినయెడల, వానివానికి కావలసిన పచ్చిక, ఫలములు లేఁజిగుళ్లు మొదలగునవి యధిక వ్యయముచేయకయే సులభముగా లభ్యమగుట, జంతువులకు సౌఖ్యము గలుగుట యను నీ రెండుపనులు జరుగును

అధికముగానున్న గడ్డిఫలములు మున్నగునవి విక్రయించినను మాంసాహారులగు మృగములకు విశేష వ్యయము చేతినుండి చేయనక్కఱలేదు. ప్రేక్షకులయొద్దనుండి పుచ్చుకొను సుంకము తగ్గించినను తగ్గింపవచ్చును. ఇది యొకవిధముగా జంతుదర్శమువలన కలుగు నానందముకంటె నరులకెక్కుడుగా ఆనందమును గలిగించి చూచుట కెక్కుడుగా వచ్చుచుందురు. మన పీపిల్సు పార్కులోని జీవన్మృగములును హాయిగా చిరకాలము జీవించి మనకానందముఁ గలిగించును. ఒక్క బక్కవానిని చూచినప్పటికంటె ఒక్క దృఢకాయుని చూచినపు డద్భుతపడుదుము. ఒక్క యావనుని గనుఁగొనినప్పటికంటె నొక్క సహస్రమాన జీవిని చూచిన వింతపడుదుము. పిఠాపురము దగ్గఱ గొరసయను గ్రామములో సముద్రతీరమున నొక్క పెద్ద చెట్టుపై "వణితి"లను రెండు సముద్రపక్షులున్నవి. అవి యెంతకాలము నుండి యున్నవో యెవ్వరికిని దెలియదు. ఆ రెండుపిట్టలే మఱి మూఁడవది లేదు. దీనికి కారణము స్వేచ్ఛగా, నిర్బాధముగా స్వతంత్ర జీవనము చేయుచుండుటయేయని చెప్పకొనవచ్చును. కాఁబట్టి ప్రతి జంతువును చెన్నపురి పీపిల్సుపార్కులో నధికారులు స్వేచ్ఛగాఁ దిరుగుటకును, వెలుతురును గాలియు మంచిది తగులునట్లును వానివానికి నిర్మాణముచేయించి జీవదయ కనఁబఱతురని నమ్ముచున్నాము.

ఏ జంతువునకును ఎల్లకాలము నొక్క విధమైన యాహారమే వేయక చాలినంత పెట్టక పోయినను వారమున కొక్కసారియైనను పదార్థములను మార్చివేయుటకూడ నొక యారోగ్యహేతువే యగును.

197959

PRINTED BY GEORGE KENNETH AT THE DIOCESAN PRESS, MADRAS. POST BOX 455,—A 5865.